క్లుప్తంగా

కలెక్టరేట్ ముట్టడి కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ రూరల్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ తెలిపారు. ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతు కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కర్నాటి యాదగిరి, పొగాకు రవికుమార్, మేడబోయిన తరుణ్‌కుమార్, సాయికుమార్, మండల సురేష్, గునబోయిన గౌతం, రాజు, కడారి శోభన్‌బాబు, పంగ రమేష్, కడాయి స్వామి, పానుగంటి దుర్గాప్రసాద్, శివ, కాటన్ కిరణ్, కాట మహేష్, బన్నీ, హరీష్ పాల్గొన్నారు.

జాన్ డ్యూయీకి నివాళి

రామగిరి(నల్లగొండ): ధర్మా టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ప్రొఫెసర్ జాన్ డ్యూయీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ నాగయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, డేవిడ్, హరికిషన్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన



మునుగోడులో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

మునుగోడు: నిరుద్యోగులకు అండగా నిలిచి పోరాటం చేస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్ట్ చేశారని నిరసిస్తూ ఆదివారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్ గౌడ్, పుల్కరం సైదులు, చొల్లేటి బ్రహ్మచారి, ఏర్పుల క్రాంతికుమార్, మాజీద్, పందుల నర్సింహ, నీరుడు రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ: మండలంలోని తూర్పుతండాకు చెందిన జర్పుల బిచ్చానాయక్(ఫీల్డ్ అసిస్టెంట్) దసరా పండుగ రోజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిచ్చానాయక్‌తోపాటు 2008లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం గ్రామానికి చేరుకుని బిచ్చానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి కుటుంబ సభ్యులకు రూ.55వేల నగదుతో పాటు రూ.5వేల విలువ గల నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో బిచ్చానాయక్ స్నేహితులు ఉన్నారు.

సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షుడిగా శ్రీహరి

చండూరు : నాంపల్లి మండలానికి చెందిన సామాజిక ఉద్యమ నాయకుడు కర్నాటి శ్రీహరి సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆదివారం ఈ మేరకు చండూరు మండల కేంద్రంలో సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీహరి నియామక పత్రం అందుకున్నారు.

కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడిగా అంజయ్యగౌడ్

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడిగా గరిషె అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షుడుగా మారగోని యాదయ్యగౌడ్, ప్రధానకార్యదర్శిగా బొడిగె రవీందర్‌గౌడ్, సభ్యులుగా నమ్ముల కృష్ణ, చెరుకు రామలింగం, గోపగోని అచ్చయ్య, అంతటి శివలింగం, బత్తుల కన్నయ్య, బొడిగె చినవెంకటేశం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘ మాజీ అధ్యక్షుడు బొడిగె బక్కశెట్టి, కోయగూర నర్సింహ, నమ్ముల విజయ్‌కుమార్, గోపగోని నర్సింహ, చెరుకు యాదయ్య, రామచంద్రయ్య, బుగ్గయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి శంకరయ్య కుమారుడు వినేష్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. దీంతో శంకరయ్యతో కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితులంతా కలిసి సేకరించిన రూ.లక్ష నగదును ఆదివారం శంకరయ్యకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు పాలెం మల్లేష్‌గౌడ్, నందగిరి శ్యామ్, బాతరాజు రవీందర్, బల్గూరి సురేష్, రాచకొండ శ్రీనివాసులు, మారం శంకర్‌రెడ్డి, బల్గూరి వెంకటేష్, బత్తుల సైదులు, లగ్గోని వెంకటేష్, నందగిరి మహేష్, శ్రవణ్, వెంకటేష్, శంకర్, జాని, నజీర్, శ్రీశైలం పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న స్నేహితులు

వానొస్తే రాకపోకలు బంద్ !



కేతేపల్లి నుంచి మూసీకి వెళ్లే దారిలో వంతెన మీదుగా ప్రవహిస్తున్న వరద (ఫైల్)



గుడివాడ-మేడిపల్లి గ్రామాల మధ్య ఇలా.. (ఫైల్)

లోలెవల్ కష్టాలు

- కేతేపల్లి మండలంలో లోలెవల్ వంతెనలపై ప్రవహిస్తున్న వరదనీరు
- హైలెవల్ వంతెనలు నిర్మించాలని విన్నవించినా పట్టించుకోని పాలకులు
- సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

కేతేపల్లి: మండలంలోని పలు గ్రామాల మధ్య వాగులపై నిర్మించిన లోలెవల్ బ్రిడ్జిలతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. వర్షాలు వచ్చినపుడు రాకపోకలకు ఆటంకం లేకుండా చెరువుల అలుగులు, వాగుల నుంచి వరద నీరు వెళ్లేందుగా వీలుగా మండలంలోని కొర్లపహాడ్-ఇప్పలగూడెం, గుడివాడ-మేడిపల్లిగూడెం, కేతేపల్లి-కొత్తపేట, కొత్తపేట-కాసనగోడు, కొప్పోలు-భీమారం, తుంగతుర్తి-చెర్కుపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై లోలెవల్ బ్రిడ్జిలు నిర్మించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఎత్తు పల్లాలను పట్టించుకోకుండా ఈ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడంతో వరద ఉధృతి ఎక్కువైనప్పుడల్లా రాకపోకలు నిలిచిపోతున్నాయి.

నీటి ప్రవాహాన్ని అంచనా వేయలేక..

కొద్దిపాటి వర్షానికే బ్రిడ్జిల పైనుంచి వరదనీరు ప్రవహిస్తుంది. రోడ్డు వెడల్పు చిన్నగా ఉండటం, వాహనాలు తిరిగి వెళ్లటానికి వీలు కాకపోవటంతో వరద ఉధృతి తగ్గే వరకు అక్కడే ఉండాల్సి వస్తోంది. వరద ప్రవాహాన్ని అంచనా వేయలేక బ్రిడ్జి పైనుంచి దాటే ప్రయత్నంలో పలువురు గల్లంతు, వాహనాలు కొట్టుకపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. గతంలో కేతేపల్లి- కొత్తపేట గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై వరద ప్రవాహానికి కాసనగోడు గ్రామానికి చెందిన దంపతులు కొట్టుకుపోయారు. భర్త అతికష్టం మీద బయటపడి ప్రాణాలు దక్కించుకోగా భార్య వరదలో కొట్టుకపోయి ప్రాణాలు విడిచింది. గుడివాడ-నోముల మధ్య కూడా వరద ఉధృతికి కారు కొట్టుకుపోయింది.

విద్యార్థులు, కార్మికులకు ఇక్కట్లు

కేతేపల్లి-కొత్తపేట గ్రామాల మధ్య మూసీ కుడి కాల్వ పక్కన ఉన్న బ్రిడ్జి లెవల్ చిన్నదిగా ఉండటంతో కొద్దిపాటి వర్షానికే వరదనీరు బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తుంది. దీంతో బొప్పారం, కాసనగోడు, గుడివాడ, కొత్తపేట గ్రామాల విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం కేతేపల్లికి వచ్చే ప్రజలు వరద వచ్చినన్ని రోజులు ఇంటికే పరిమితమవుతున్నారు. ఆయా గ్రామాల నుంచి పరిశ్రమలకు వెళ్లే కార్మికులు, కూలీలు సైతం విధులకు హాజరు కాలేక పోతున్నారు.

రాకపోకలకు అంతరాయం



వాగులపై నిర్మించిన వంతెనలు తక్కువ ఎత్తులో నిర్మించటంతో భారీ వర్షాలు కురిస్తే వరదనీరు వంతెనలపై నుంచి ప్రవహిస్తుంది.వరద ప్రవాహం తగ్గేంత వరకు వేచి చూడాల్సిన పరిస్థితి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వంతెనల ఎత్తును పెంచాలని పలుమార్లు విన్నవించినా పాలకులు పట్టించుకోవటం లేదు.

– పి.జానకిరాములు, కొత్తపేట

హైలెవల్ వంతెనలు నిర్మించాలి



కేతేపల్లి-మూసీ ప్రాజెక్టు మధ్య రాకపోకలు సాగించే సుమారు ఐదారు గ్రామాల ప్రజలు లోలెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన సమయంలో రాకపోకలు సాగించలేకపోతున్నారు. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి హైలెవల్ వంతెనలు నిర్మించాలి.

– రాచకొండ గోపి, గుడివాడ

ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న కందుకూరి సోమన్న

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 29న జరిగే మాదిగల ధర్మ యుద్ధ సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ సీనియర్ నాయకుడు కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు. ఆదివారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు మంద కృష్ణ హాజరు కానున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ద్రోహం చేసారని ఆరోపించారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు గాదె రమేష్, యాతాకుల రాజన్న, నల్లచంద్రస్వామి, ఇరిగి శ్రీశైలం, వినయ్, మల్లెపాక వెంకన్న, మామిడి సైదులు, లంకపల్లి నగేష్ పాల్గొన్నారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెబుతాం



సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

మునుగోడు: అధికారం చేతిలో ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బీజేపీకి రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతామని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా కన్వీనర్ గోలి సైదులు అన్నారు. ఆదివారం మునుగోడులో జరిగిన ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మునుగోడు మండల ఎస్సీ వర్గీకణ పోరాట సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ముచ్చపోతుల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా చలిచీమల యాదగిరి, గోలి మారయ్య, భాజా మనోజ్, అద్దంకి రామలింగం, రెడ్డిమల్ల యాదగిరి, నీరుడు రాజారాంను ఎన్నుకున్నారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు పెరమాండ్ల ప్రమోద్ కుమార్, ఇండ్ల నాగరాజు, ముచ్చపోతుల శ్రీకాంత్, పోగుల నర్సింహ్మ, పత్రాఫ్, అంజనేయులు పాల్గొన్నారు.

వర్గీకరణ విరమించుకునే వరకు ఉద్యమం ఆగదు

చండూరు : ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తిగా విరమించుకునే వరకు మాల మహానాడు ఉద్యమం ఆగదని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు అన్నారు. ఆదివారం చండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం చండూరు మండల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీని ప్రకటించారు. కన్వీనర్‌గా కాశమల్ల అనిల్ కుమార్, కో చైర్మన్లుగా మేడిపల్లి లక్ష్మణ్,నాగాటి రాంబాబు, మహేశ్వరం మహేష్, తీగల వెంకన్న, సభ్యులుగా ఈద కేశవులు మేడిపల్లి రామ్, కిట్టు, గౌరవ అధ్యక్షుడిగా రామచంద్రం ఉన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి

చండూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులను ఆదుకోవాలని గీత పనివారల సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శంకరయ్య గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గీత పనివారాల సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం చండూరు మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం బొమ్మగాని ధర్మభిక్షం చేసిన సేవలు మరువలేమన్నారు. గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కాటమయ్య రక్షణ కవచం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రమేష్,పల్లె యాదయ్య గౌడ్, వెంకటేశం, పల్లె మల్లేశం పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత



చెక్కు అందజేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం: మండలంలోని తిరుమలరాయుని గూడెం గ్రామంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. చెక్కును గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు కర్నాటి కృష్ణకు తన నివాసంలో కిషన్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన కుల దేవతలను భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ ఆరాధించాలన్నారు. కులదైవం కోసం నూతనంగా దేవాలయాన్ని నిర్మిస్తున్న గౌడ కులస్తులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కమిటీల ఎన్నిక

నకిరేకల్: నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివిధ కమిటీల నూతన పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పెండెం సదానందం, రావిరాల యాదగిరి, పట్టణ కుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మూడుదుడ్ల కృష్ణమూర్తి, భోనగిరి యాదగిరి, కోశాధికారిగా అలువాల నరేందర్, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సామల గౌరయ్య, చిట్టిపోలు శివలింగం, కమ్యూనిటీ హాల్ కమిటీ అధ్యక్షుడిగా చిట్టిపోలు యాదగిరి, కొండ లక్ష్మణ్ బాపూజీ కమిటీ అధ్యక్షుడిగా చిట్టిపోలు పాండరి, మహిళా సాధికారిక కమిటీ అధ్యక్షురాలుగా గోళి పద్మ ఎన్నికయ్యారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీల సభ్యులు

అనంతరం ఆయా కమిటీల పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కులసంఘం ప్రతినిధులు రావిరాల మల్లయ్య, పెండెం ఆంజనేయులు, కిషన్, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కొత్తవారిగూడెం వాసులు

నకిరేకల్: నకిరేకల్ మండలం కొత్తవారిగూడెం నుంచి కేతేపల్లి మండలం బండపాలెం గ్రామం వరకు గల మట్టిరోడ్డును బీటీరోడ్డుగా నిర్మించేందుకు ప్రభుత్వం రూ.81 లక్షలు మంజూరు చేయడాన్ని హరిస్తూ కొత్తవారిగూడెం గ్రామస్తులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి, ఎమ్మెల్యేకు వారు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్త సంతోష్‌రెడ్డి, సబాబు రమేష్‌రెడ్డి, సబాబు రవీందర్‌రెడ్డి, కొత్త వెంకట్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, సబాబు శంకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంజయ్య

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన ఆ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు.గఅసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా గండూరి వెంకటేశం, అధ్యక్షుడుగా మారుపాక అంజయ్య, ఉపాధ్యక్షుడిగా రెడాపాక యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా గరిషె అంజయ్య, కోశాధికారిగా పంతంగి వెంకటేశం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా బొడిగె యాదయ్య వ్యవహరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మునుగోడులో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మర్రిగూడలో మాట్లాడుతున్న పాల్వాయి స్రవంతి

- ప్రభుత్వ తీరుపై బీఆర్‌ఎస్ నాయకుల మండిపాటు
- పలు చోట్ల నిరసన, ఆందోళనలు

మునుగోడు: రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్‌కుమార్ ఆరోపించారు. ఈ ఏడాది రైతులకు అందించాల్సిన రైతు భరోసా నగదు నేటికీ రైతులకు అందించకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. గకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఈద శరత్‌బాబు, మారగోని అంజయ్య గౌడ్, పూల వెంకన్న, మాదగోని పరమేష్, జీడిమడ్ల జలేందర్, సాధు రాము, సాంబయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

ప్రజలే బుద్ధి చెప్తారు

నాంపల్లి : రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే 420అని ప్రజలకు అర్థం అవుతుందన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీకి గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్,కడారి శ్రీశైలం,బల్లి సత్తయ్య, బాషిపాక రాములు, సర్దార్, యండి సలీమ్, రామాంజనేయులు, పల్స సైదులు, సత్తిరెడ్డి, నాంపల్లి భిక్షమయ్య, గంజి సంజీవ, కందికట్టి నాగరాజు, ఏడుకొండల్, కొరే సత్యనారయణ పాల్గొన్నారు.

రైతు భరోసా అందరికీ అందజేయాలి

చండూరు : రైతు భరోసా రైతులందరికీ అందజేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం చండూరు పట్టణంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, నాయకులు కొత్తపాటి సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం వెంకట్ రెడ్డి, కురపాటి సుదర్శన్, బొడ్డు సతీష్ గౌడ్, పెద్దగోని వెంకన్న, తెలు కుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య, గండురి నరేష్, భూతరాజు వెంకన్న, ఇడికోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుల నిరసన



చండూరు : రాస్తారోకో చేస్తున్న నాయకులు

గట్టుప్పల్ మండల కేంద్రంలో...

అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ, రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇడెం కైలాసం ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో నిరసనలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సింహ, గౌరిగే సతయ్య, పోరెడ్డి ముత్తారెడ్డి, చిలుకూరి ఆంజయ్య, కర్నాటి అబ్బయ్య, చేరుపల్లి కృష్ణ, పెదగని శ్రీను, జూలూరి పురుషోత్తం, నారని జగన్, గజావెల్లి లక్ష్మయ్య, వెంకటేష్, శ్రీకాంత్, హనుమంతు రాంబాబు, శంకర్ పాల్గొన్నారు.



గట్టుప్పల్‌లో..

రైతుకు భరోసా కల్పించని రాష్ట్ర ప్రభుత్వం

మర్రిగూడ: రైతులకు భరోసా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా ఇప్పటివరకు ప్రభుత్వం అందించలేదన్నారు. రూ.2లక్షల రుణమాఫీ కూడా అమలు చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, అనంతరాజుగౌడ్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మునగాల నారాయణరావు, బచ్చు రామకృష్ణ, చెరుకు లింగంగౌడ్, తోటకూరి శంకర్, ఊరిపక్క నగేష్, కొలుకులపల్లి యాదయ్య, చెరుకు శ్రీరాములు, పందుల యాదయ్య, రాపోలు యాదగిరి, వల్లంల సంతోష్, లపంగి భిక్షం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన



శాలిగౌరారంలో..

శాలిగౌరారం: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆపార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు జేరిపోతుల చంద్రమౌళి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, శ్రీరాములు, నతానియేల్, అంజయ్య, నర్సయ్య, కమాలాకర్, రమేశ్, అంజి, జలేందర్, వెంకన్న, శ్రీను, రవి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిట్యాల: ఒకే వేదికపై ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



శాలిగౌరారం : నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1996–97 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తుచేసుకున్నారు. ఉన్నత స్థానాలకు చేరుకున్న పలువురు పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, ఆచార్య, అంజిరెడ్డి, రవీంద్రనాథ్, రాఫెల్, లవేందర్‌రెడ్డిలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భాస్కర్, నరేందర్‌రెడ్డి, రమేష్, గోపాల్, మల్లేష్, సత్యనారాయణ, సుఖేందర్‌రెడ్డి, సంధ్యారాణి, జయశ్రీ, స్వరాజ్యం పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం విద్యాబోధన చేసిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయప్రసాద్, జాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరహరి, శ్యామ్, బృగుమహర్షి, మహిపాల్, వెంకట్‌రెడ్డి, రవీందర్, శోభారాణి, రాజేశ్వరి, కోటయ్యలను సన్మానించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డైరెక్టర్‌లు ఎదుళ్ల అజిత్‌రెడ్డి, మామిడి శ్రీరాములు, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్‌గౌడ్, బోయపల్లి స్వామిగౌడ్, సీఈఓ బొంతల రాజిరెడ్డి పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి-రామన్నపేట గ్రామాల మధ్య నెలకొల్పనున్న సిమెంటు పరిశ్రమ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని పెద్దకాపర్తి గ్రామస్తులు ఆదివారం తీర్మానం చేశారు. ఈ నెల 23న రామన్నపేటలో జరగనున్న సిమెంటు పరిశ్రమ ఏర్పాటుకు చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులంతా పాల్గొని వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్‌లు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చినస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, చేకూరి గణేష్ మాదిగ, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, పొట్లపల్లి రవి, ఆవుల జానయ్య, మాచర్ల యాదగిరి, నీలా ఐలయ్య, తెలుసూరి సైదులు, దూదిగామ అంజయ్య, పున్న విష్ణు, ఏర్పుల రాకేష్, బండారి వెంకన్న పాల్గొన్నారు.



తీర్మాన పత్రాలను చూపుతున్న పెద్దకాపర్తి వాసులు